క్లుప్తంగా

హద్దుల పరిశీలన



బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వార్డుల విభజన ప్రక్రియ, డీలిమిటేషన్ మున్సిపల్ సరిహద్దు తదితర అంశాలపై అధికారులు పరిశీలించారు. డీలిమిటేషన్ ప్రత్యేక అధికారి ఎండీ అయాజ్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ రికార్డులు, హద్దులను బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ ఖయ్యుంతో అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. కార్యాలయం బోర్డు పై ఈ నెల 5 న డీలిమిటేషన్ ఇతర వివరాలు డిస్‌ప్లే చేయడం జరుగుతుందన్నారు. 11వ తేదీలోపు ఏదైన అభ్యంతరాలు, సూచనలు, సలహాలు ప్రజలు ఇవ్వవచ్చని కమిషనర్ ఖయ్యుం తెలిపారు. కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

కేటీఆర్‌కు డల్లాస్‌లో ఘన స్వాగతం



ఎల్లారెడ్డి: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు అమెరికాలోని డల్లాస్‌లో ఘనంగా స్వాగతం పలికినట్లు బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ ఫోరం సభ్యుడు లింగారెడ్డి గారి కిషోర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండలం లొంకలపల్లి గ్రామానికి చెందిన ఆయన ఉద్యోగరీత్యా డల్లాస్ నగరంలో స్థిరపడి బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐఫోరంలో కీలక సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం ఆయన డల్లాస్ నుంచి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు డల్లాస్ నగరానికి వచ్చిన కేటీఆర్‌కు ఫోరం తరఫున అమెరికాలో పలు నగరాలలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

లబ్ధిదారులకు కిట్ల అందజేత

బాన్సువాడ : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద మంజూరైన కిట్లను లబ్ధిదారులకు మంగళవారం బాన్సువాడలో బీజేపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ కులవృత్తులను ప్రోత్సహించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేసి వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి ఉచితంగా కులవృత్తి పరికరాలను అందజేసిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, చీకట్ల రాజు, ఉమేష్ తదితరులు ఉన్నారు.

ఇంటెక్‌వెల్ పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని గోలిలింగాల గ్రామశివారులో గల మంజీరనదిలో గతంలో ఏర్పాటుచేసిన తాగునీటి పథకానికి సంబంధించిన ఇంటెక్‌వెల్‌ను మంగళవారం స్థానిక ఎంపీడీవో ప్రభాకరచారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజు పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకొని వృథాగా ఉన్న తాగునీటి పథకం ఓపెన్‌వెల్, ఇంటెక్‌వెల్‌తోపాటు అందులోని రెండు 80హెచ్‌పీ మోటార్లను వారు పరిశీలించారు. దీంతోపాటు తాగునీటి పథకం నిర్వాహణ కోసం మంజీరనది ఒడ్డున ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వారు పరిశీలించి వాటి పనితీరుపై వారు ఆరా తీశారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తే తాగునీటి పథకం వినియోగంలోకి వస్తుందని వారు తెలిపారు. ఈ విషయమై నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపుతామని వారన్నారు. వారివెంట జీపీ కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



భిక్కనూరు/తాడ్వాయి/నాగిరెడ్డిపేట : లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని కామారెడ్డి డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్, గోపాల్‌పేటలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లక్ష్మీదేవునిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సునీత,



గాంధారిలో.. తహసీల్దార్ రేణుక చౌహాన్



తిమ్మోజీవాడిలో... తహసీల్దార్ సత్యనారాయణ

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

- భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం
- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



బ్రహ్మణపల్లిలో.. తహసీల్దార్ రాజు నరేందర్ గౌడ్



నాగారంలో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ రూరల్: రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ డా. కిరణ్మయి కోరారు. మంగళవారం నాగారం గ్రామంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల వారీగా ఈనెల 12 వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయన్నారు. సదస్సులో భాగంగా భూ వివాదాలు, భూ సమస్యలు, మ్యూటేషన్లు, భూముల సరిహద్దు సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నాగారం గ్రామంలో ఏడు ఫిర్యాదులు వచ్చాయి. ఆమె వెంట తహసీల్దార్ వరప్రసాద్ ఉన్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి

తాడ్వాయి/పిట్లం/సదాశివనగర్/ ఎల్లారెడ్డి రూరల్/గాంధారి /భిక్కనూరు /రాజంపేట/పెద్దకొడప్‌గల్ /నాగిరెడ్డిపేట : రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని తహసీల్దార్ స్వేత అన్నారు. తాడ్వాయి మండలంలోని దేవాయిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించి మాట్లాడారు. పిట్లం మండలంలోని బ్రహ్మణపల్లి, అల్లాపూర్ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో తహసీల్దార్ రాజు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.బ్రాహ్మణపల్లిలో 3, అల్లాపూర్ గ్రామంలో 6 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. సదాశివనగర్ తిమ్మోజీవాడి గ్రామంలో తహసీల్దార్ సత్యనారాయణ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఎల్లారెడ్డి మండలంలోని జాన్కంపల్లిఖుర్దు, కొట్టాల్ గ్రామాలలో రెవెన్యూ అధికారులు మంగళవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. గ్రామంలో వ్యవసాయ భూములకు సంబంధించి ఉన్న సమస్యలను రైతుల నుంచి ఆర్జీలను స్వీకరించినట్లు తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. గాంధారి జీపీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 219 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. గాంధారి రెవెన్యూ శివారు పరిధిలో 205 మంది రైతులు, కోనాయిపల్లి, బంగారువాడి రెవెన్యూ శివారులో 14 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మద్నూర్ మండలంలోని సోమూర్, దన్నూర్‌లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తుదారుల నుంచి తహసీల్దార్ ముజీబ్ స్వీకరించారు. డోంగ్లీ మండలంలోని సిర్‌పూర్‌లో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ దరఖాస్తులను స్వీకరించారు. భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ సునీత ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు.రాజంపేట మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 267 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ జానకి తెలిపారు. రాజంపేట రెవెన్యూ పరిధిలో 93, ఆర్గొండ రెవెన్యూ పరిధిలో 174 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.పెద్దకొడప్‌గల్ మండలం తుప్దాల్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ దశరథ్ పాల్గొని మాట్లాడారు. నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లి, రామక్కపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 30దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలిపారు. మండలంలోని అచ్చాయపల్లిలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో, రామక్కపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చిన్న దడ్గిలో ప్రజలు లేక బోసిపోయిన సదస్సు

బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద మండలం చిన్న దడ్గిలో ప్రారంభించిన రెవెన్యూ సదస్సుకు ప్రజలు లేక బోసిపోయింది. తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్‌ఐ రవీందర్ సిబ్బందితో కలిసి గ్రామానికి ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభించారు. ముగ్గురు వ్యక్తులు మాత్రమే అధికారులకు దరఖాస్తులు అందించారు.



రెవెన్యూ సదస్సులపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



సోమూర్‌లో..తహసీల్దార్ ముజీబ్



రాజంపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



జాన్కంపల్లిఖుర్దులో..

రైతులు నాణ్యమైన విత్తనాలనే నాటాలి



నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త శ్వేత



మీసాన్‌పల్లిలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త విజయ్‌కుమార్



రాజంపేటలో రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న డీఏవో తిరుమల ప్రసాద్



మహమ్మద్ నగర్ రైతు వేదికలో.. ఏవో నవ్య

నస్రుల్లాబాద్/ఎల్లారెడ్డిరూరల్/నిజాంసాగర్/లింగంపేట/గాంధారి/భిక్కనూరు/తాడ్వాయి/రాజంపేట : రైతులు నాణ్యమైన విత్తనాలనే నాటాలని రుద్రూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత అన్నారు. నస్రుల్లాబాద్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎప్పటికప్పుడు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్‌పల్లి గ్రామంలో రైతులకు విత్తనాల ఉత్పత్తిపై రుద్రూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. రైతులకు విత్తనాలను అందించారు. కార్యక్రమంలో ఏవో నయిమొద్దీన్, భవాని, ఏఈవోలు రాజాగౌడ్, గోపాల్ ముఖీద్, రవీందర్, సతీష్ తదితరులున్నారు. లింగంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయాధికారులు ఎంపిక చేసిన వరి విత్తనాలు జగిత్యాల వరి-3, మొక్కజొన్నలో డీహెచ్‌ఎం 117 రకాల విత్తనాలను రైతులు వాడాలని మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ సూచించారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వరిధాన్యం, మొక్కజొన్న విత్తనాలను ఏవో నవ్య పంపిణీ చేశారు. గాంధారి రైతు వేదిక భవనంలో వరి, మొక్కజొన్న ఫౌండేషన్ విత్తనాల బస్తాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఏవో రాజలింగం తెలిపారు.భిక్కనూరు రైతు వేదికలో వరి విత్తనాల బస్తాలను మండల వ్యవసాయాధికారి నరేంద్ర పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ్‌బాబు,ఏఈవోలు వినోద్‌గౌడ్, లిఖిత్ పాల్గొన్నారు. రాజంపేట రైతు వేదికలో రైతులకు వరి, మొక్కజొన్న విత్తన బస్తాలను జిల్లా వ్యవసాయ అధికారి ఆర్ తిరుమల ప్రసాద్, కామారెడ్డి ఏడీఏ అపర్ణ,మండల వ్యవసాయ అధికారి శృతి పంపిణీ చేశారు. తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ రైతు వేదికలో రైతులకు వరి, మొక్కజొన్న విత్తనాల సంచులను ఏవో నర్సింలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు, స్థానిక కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన లారీలో రేషన్ బియ్యం సరఫరా

- పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2010 మోడల్‌కు పైన ఉన్న లారీల ద్వారానే రేషన్ బియ్యం గోదాం నుంచి రేషన్ దుకాణాలకు పంపిణీ చేయాలి. అధికారుల అండదండలతో కాలం చెల్లిన లారీల ద్వారా నిర్వాహకులు బియ్యం సరఫరా చేస్తున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని సివిల్ సప్లై గోదాం నుంచి కాలం చెల్లిన ఏపీ28టీఏ1389 నెంబర్ గల లారీ ద్వారా రేషన్ బియ్యం రవాణా చేస్తున్నారు. కాలం చెల్లిన లారీకి జీపీఎస్ ఏర్పాటు చేసి బియ్యం రవాణా చేయడం నిబంధనలకు విరుద్ధమని లారీల నిర్వాహకులు తెలిపారు. ఈవిషయమై గోదాం ఇన్‌చార్జి బాలయ్యను వివరణ కోరగా కాలం చెల్లిన లారీల ద్వారా బియ్యం రవాణా కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

కాలం చెల్లిన పాలు పంపిణీ

మద్నూర్(జుక్కల్): గర్భిణి, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పాలు కాలం చెల్లినవా లేదా చూసుకోకుండా పంపిణీ చేస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మేనూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకెళ్లిన కొందరు పాల ప్యాకెట్‌ను పరిశీలించగా ఫిబ్రవరి నెలలోనే పాల ప్యాకెట్ వాడకం గడువు ముగిసిందని గర్భిణులు, బాలింతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మద్నూర్ ఇన్‌చార్జి సీడీపీవో కళావతిని వివరణ కోరగా పాల ప్యాకెట్‌లను కేంద్రంలోని వేడి చేసి ఇవ్వాలని ఇళ్లకు ఇవ్వరాదన్నారు. పూర్తి విచారణ చేపడతామని ఆమె చెప్పారు.



జిల్లా కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో మట్టికుంగిపోయి ప్రమాదకరంగా మారిన రోడ్డు

ప్రమాదకరంగా రోడ్డు

నేటి చిత్రం

కామారెడ్డి టౌన్: మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఏడాది క్రితం కురిసిన వర్షానికి రోడ్డు కుంగిపోయింది. పక్కనే ఉన్న మురికి కాలువలోకి మట్టి కూరుకుపోయి రోడ్డు ఇరుకుగా మారింది. ప్రస్తుతం ఆరోడ్డు ప్రమాదకరంగా ఉంది. రాత్రి సమయంలో తెలియని వారు వెళ్తూ ప్రమాదాలకు గురువుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు జరిపించాలి.

– మునిగేల నవీన్, టీచర్స్ కాలనీ, కామారెడ్డి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576
బాన్సువాడ : 94402 11363
జుక్కల్ : 97053 46578

సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న రాములు నాయక్

సదాశివనగర్ (ఎల్లారెడ్డి) : సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ అన్నారు. మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద గల అశోక్ గార్డెన్స్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా బంజారా సేవా సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సురేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌నాయక్‌లను ఎన్నున్నారు. వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బద్యా నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు సింగ్, కిషన్ సింగ్, అమర్ సింగ్ లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గణేశ్ నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, మోతి సింగ్, మోతిరామ్, మోహన్, చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నాయక్‌పోడ్‌ల సమస్య పరిష్కారానికి కృషి



నినాదాలు చేస్తున్న నాయక్‌పోడ్ నాయకులు

నిజాంసాగర్(జుక్కల్): ఆదివాసీ నాయక్‌పోడ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర ఉద్యోగ సంఘం సభ్యుడు గురుడు సునీల్ అన్నారు. మంగళవారం మహమ్మద్ నగర్‌లోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర, వివిధ జిల్లాల ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ నాయక్‌పోడ్ పిల్లలకు కులధ్రువీకరణ పత్రాల మంజూరులో రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని చెప్పారు. సమావేశంలో ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు మొట్ట పెంటయ్య, నిజామాబాద్ జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు గాండ్ల రాంచెందర్ నాయకులు రవీందర్, మొట్ట భూమయ్య, ఏముల కాశీరాం తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా బగళాముఖి అమ్మవారి జన్మదినం

ఎల్లారెడ్డి: పట్టణంలో బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జ్యేష్ఠ మాసంలోని అష్టమిని పురస్కరించుకుని బగళాముఖి అమ్మవారికి జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వెల్లుట్లపేటలో బోనాల పండుగ



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో మంగళవారం బోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలోని బద్దిపోచమ్మ అమ్మవారికి గ్రామస్తులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించారు. పిల్లాపాపలు, పాడి పంటలు సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులున్నారు.

లింగంపేట, మెంగారం గ్రామాల్లో..



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు మెంగారం గ్రామంలో మంగళవారం మున్నూరు కాపు కులస్తులు బోనాలు ఊరేగించారు. ఈ సందర్భంగా ఇంటింటికి బోనాలు తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా బోనాలు ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీకల్కి ఆలయంలో పూజలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి నిజాంసాగర్ రోడ్డులోని శ్రీకల్కి ఆలయంలో మంగళవారం ఆరోగ్య పూజ, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు ఎర్రం చంద్రశేఖర్, విజయ్‌కుమార్, బాలు, సిద్దంశెట్టి శ్రీనివాస్, వినోద్, సంతోష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పొల్కంపేట గ్రామంలో మంగళవారం గ్రామ దేవతలకు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్లబండ్లను రంగులతో, మామిడి తోరణాలు, కొత్త చీరలతో అలంకరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. అనంతరం రేణుక ఎల్లమ్మ, సిరియాల గౌరమ్మ ఆలయాల చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని సిరిసిల్లరోడ్డులోని నూతనంగా నిర్మించిన భక్త మార్కండేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వేద పండితులు అంజనేయశర్మ రుత్వికుల ఆధ్వర్యంలో శాంతి హోమాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేపు ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఈనెల 5న సనాతన అంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 1న ప్రారంభమైన ప్రతిష్ఠాపన ఉత్సవాలు 5తో ముగుస్తాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్తం

'పది' సప్లిమెంటరీకి 60 మంది విద్యార్థుల హాజరు

కామారెడ్డి టౌన్: జిల్లాలో జరిగిన పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షకు 60 విద్యార్థులు హాజరయ్యారు. మంగళవారం జరిగిన తెలుగు పరీక్షకు 88 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 28 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను డీఈవో ఎస్.రాజు పర్యవేక్షించారు.

లెక్చరర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి టౌన్: రాజంపేట మండలంలో నూతనంగా ఇంటర్ ప్రారంభమైన కేజీబీవీలో తాత్కాలిక పద్ధతిలో విధులు నిర్వహించడానికి అర్హులైన లెక్చరర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఎస్.రాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈనెల 9వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు రాజంపేట కేజీబీవీలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.

ఐఏఎస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న పేద విద్యార్థులపై అనుచిత వాఖ్యలు చేసిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యూకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శి, ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల బాబు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు మరుగుదొడ్లు శుభ్రం చేస్తే తప్పేంటని వాఖ్యనించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, బామ్ సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్, ఆయా సంఘాల నాయకులు మల్లన్న, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచొద్దు'

కామారెడ్డి అర్బన్: ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పరిమితిని మరో సారి పెంచాలనే నిర్ణయం ఆలోచనను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే విరమించుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఉద్యోగుల రిటైర్మెంట్‌ను 58 నుంచి 61కి పెంచడంతో ఇప్పటికే నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, మళ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ అయ్యే వారికి కోట్లాది రూపాయలు చెల్లింపు చేయాల్సి వస్తుందన్నారు. నిరుద్యోగ ఉద్యమాలు తప్పవని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు హెచ్చరించారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): వనమహోత్సవం కార్యక్రమానికి స్థలాలు ఎంపిక చేసుకొని మొక్కలు నాటడానికి నర్సరీల్లోని మొక్కలు సిద్ధం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి నరేష్ సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయించాలని సూచించారు. ఎంపీవో మల్హారి, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

ఉపాధి హామీ గ్రామ సభలు

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని అచ్చంపేట, నర్వ గ్రామాల్లో మంగళవారం ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలు నిర్వహించనట్లు ఈజీఎస్ ఏపీవో శివకుమార్ తెలిపారు. ఏడాది కాలంగా ఆయా గ్రామాల్లో చేపట్టి ఉపాధి పనులు, కూలీలకు డబ్బుల చెల్లింపులకు సంబంధించి సీఆర్పీలు ఆడిట్ చేశారన్నారు. సమావేశంలో ఎంపీడీవో గంగాధర్, సిబ్బంది ఉన్నారు.